## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.01.05.2021.**

### "ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న ముఠా అరెస్ట్"

### .....ఆరుగురుని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు....

విజయవాడ మొగల్రాజపురంలో ఉండే మప్పాళ్ళ రేఖాశ్రీ భర్త ప్రవీణ్ అనే ఆమె బి.టెక్ చదవి కొంతకాలం చెన్నైలో ఉద్యోగం చేసి తిరిగి విజయవాడ వచ్చేసి నిరుద్యోగ యువతను వివిధ గవర్నమెంట్ డిపార్ట్ మెంట్స్‌లో గత రెండు మూడు సంవత్సరాలుగా బాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని ఆయా డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారులు ఉద్యోగాలు భర్తీ చేసుకొనే అధికారం ఉందని, తనకు చాలా మంది అధికారులు రెవిన్యూ, ట్రెజరీ, ఇన్‌కమ్‌టాక్స్, పోస్టాఫీస్, పంచాయత్‌రాజ్, జెన్‌కో డిపార్ట్‌మెంట్‌లో తెలుసునని అలాగే పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో హోంగార్డ్ ఉద్యోగాలు మొతం 37 మంది నిరుద్యోగ యువకులను నుండి రూ.1 కోటి 17 లక్షల మోసం చేసినది.

ఈ మోసంలో భాగంగా జక్కుల ఏడుకొండలు, హైదరాబాద్, ఉప్పల్‌కు చెందిన వ్యక్తిని ఏజెంట్‌గా నియమించుకొని అతని ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 37 మందిని మోసం చేసి గవర్నమెంట్ ఉద్యోగాలు అంటు నమ్మబలికి వారి వద్ద నుండి ఒక్కో పోస్టుకు రూ.6 లక్షల నుండి రూ.9 లక్షల వరకు వసూలు చేసినది. ఈమె ఈ ముఠాలో ఏడుకొండలతో పాటు ఖమ్మంకు చెందిన పాలాటి రవిచంద్ర, విజయవాడకు చెందిన సీమాన్, కిరణ్‌లు మరియు ఉయ్యూరు తహసిల్దార్ ఆఫీస్‌లో డిప్యూటి తాహసిల్దార్‌గా (సివిల్ సప్లైస్) పనిచేస్తున్న నందూరి వెంకట సత్యప్రధానంతో కలసి ఈ మోసానికి పాల్పడింది.

ఈమె యువతను మోసం చేసి ఇప్పించిన నకిలీ నియామక పత్రాలు ఈ క్రింది డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినవి

1) ఎ.పి., ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో టాక్స్ ఎగ్జిక్యూటివ్ మరియు టాక్స్ కలెక్టింగ్ ఆఫీసర్స్.
2) పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో పంచాయతీ సెక్రటరీలు మరియు జూనియర్ అసిస్టెంట్స్.
3) పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పోస్టల్ అసిస్టెంట్స్.
4) ట్రెజరి ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్స్.
5) పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో హోంగార్డులు.
6) ఎ.పి.జెన్‌కోలో జూనియర్ ఇంజనీరులు.

మొదలగు డిపార్ట్‌మెంట్స్‌ల్లో నకిలీ నియామక పత్రాలను ఇచ్చి ఒక్కొక్క వ్యక్తి నుండి భారీగా నగదు వసూలు చేసినది.

1) పోస్టల్ అసిస్టెంట్ పోస్టుకు నల్గొండకు చెందిన గణేష్ వద్ద నుండి రూ.6 లక్షలు,
2) హైదరాబాద్‌కు చెందిన సురేష్ వద్ద నుండి రూ.9 లక్షలు,
3) పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో సెక్రటరీ పోస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన స్వప్న నుండి రూ.5 లక్షలు,
4) సూర్యాపేటకు చెందిన వసంత, త్రివేణి వద్ద నుండి రూ.6 లక్షలు మరియు రూ.9 లక్షలు వసూలు చేసి ఉంగుటూరు మండలం, మానికొండకు తీసుకొని వెళ్ళి అక్కడ గ్రామ సచివాలయంలో ముందుగా పరిచయం చేసుకున్న వి.ఆర్.ఎ. నాగేశ్వరరావు వద్ద ట్రైనింగ్ అని చెప్పి ఉంచింది. వారికి ఇచ్చిన నకిలీ నియామక పత్రాలను తిరిగి తీసివేసుకున్నది. క్రొత్తగా పర్మనెంట్ జాబ్ లెటర్లు వస్తాయని నమ్మబలికినది. గత రెండు నెలల నుండి జీతాలు రాలేదని అడిగితే వేరే అకౌంట్ నుండి ఒకరికి రూ.23 వేలు మరొకరికి రూ.26 వేలు చొప్పున వారి సేవింగ్ అకౌంట్‌కు జమచేసినది.

(మిగతాది తరువాత పేజీలో...)

5) నెల్లూరుకు చెందిన సాయికిరణ్ మరియు ప్రదీప్‌ల వద్ద నుండి రూ.4 లక్షలు వసూలు చేసి మంగళగిరి బెటాలియన్‌లో హోంగార్డు పోస్టులు అని నకిలీ నియామక పత్రాలను ఇచ్చింది. వాళ్ళకు హోంగార్డు యూనిఫామ్, బెల్టు కూడా కొని ఇచ్చింది. వీళ్ళని జూన్ నెలలో జాయిన్ అవ్వమని అపాయిమెంట్ లెటర్ ఇచ్చినది.

6) ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉదోయగం అని భువనగిరికి చెందిన మైసూరా రెడ్డి నుండి రూ.7.5 లక్షలు అనంతపురంకు చెందిన రమేష్ వద్ద నుండి రూ.6 లక్షలు , నల్గొండకు చెందిన గణేష్ దగ్గర నుండి రూ.9 లక్షలు, ఖమ్మంకు చెందిన ప్రసన్న, జితేంద్రల వద్ద నుండి రూ.9 లక్షలు వసూలు చేసింది. పై ఆరుగురిని ట్రైనింగ్ అని నమ్మ బలికి బెంజ్ సర్కిల్ వద్ద ఒక రూమ్‌లో వుంచి వీరికి చార్టడ్ ఎకౌంటెంట్ చేత కోచింగ్ ఇస్తున్నట్లు నాటకాలు ఆడింది.

ఈ విధంగా మొత్తం 37 మంది అమాయక నిరుద్యోగ యువత నుండి రూ.1 కోటి 17 లక్షల 50 వేలు వసూలు చేసి ఇందిలో రేఖాశ్రీ రూ.67 లక్షల 50 వేలు తీసుకోగా ఏడుకొండలు, ప్రధానం, సీమాన్, రవిచంద్ర, కిరణ్‌లు మిగతా నగదును పంచుకున్నారు.

ఇందులో జక్కుల ఏడుకొండలు, పాలాడి రవిచంద్రలు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు నడుపుతూ తమ దగ్గరకు వచ్చే నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు అంటూ గేలం వేసి రేఖాశ్రీ సహాయంతో ఈ మోసాలకు పాల్పడ్డారు.

తెలంగాణాకు చెందిన యువతను ఇంకా 10 సం॥వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అని ఎ.పి.లో ట్రైనింగ్ పూర్తి అయిన తరువాత తెలంగాణాకు షిఫ్టు అవ్వవచ్చునని, తెలంగాణకు చెందిన నిరుద్యోగులను నమ్మబలికినది.

ఈ సందర్భంగా ది.01.05.2021వ తేదీన పండిట్ నెహ్రూ బస్టాండ్ వెనుక పై ఆరుగురు నిందితులు వున్నారనే సమాచారంతో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి సమాచారం మేరకు విజయవాడ టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. డా॥ శ్రీ కె.వి.శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణ మూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ మరియు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్, ఎస్.ఐ.లు శ్రీ నాగ శ్రీనివాస్, శ్రీ రవితేజ మరియు వారి సిబ్బందితో ముద్దాయిలను అదుపులో తీసికొని వారి వద్ద నుండి నిరుద్యోగులను మోసం చేయడానికి ఉపయోగిస్తున్న నకిలీ హోంగార్డ్ నియామక పత్రము, నకిలీ జాయినింగ్ లెటర్, హోంగార్ట్ యూనిఫాం స్వాధీనం చేసుకోవడం జరిగినది.

**<u>అరెస్ట్ అయిన వారి వివరాలు</u>**:

1) ముప్పాళ్ళ రేఖాశ్రీ అలియాస్ రేణుక అలియాస్ రేఖారాణి, మొగల్రాజపురం, విజయవాడ.
2) జక్కుల ఏడుకొండలు, వనస్థలీపురం, హైదరాబాద్.
(పిక్సోరా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఉప్పల్)
3) పాలాడి రవిచంద్ర, ఖమ్మం, తెలంగాణ.
4) నందూరి వెంకట సత్యప్రధానం, అల్లాపురం, గన్నవరం.
(డిప్యూటి తాహసిల్దార్, సివల్ సప్లైస్, ఉయ్యూరు)
5) నల్లూరి సీమాన్, పోరంకి, విజయవాడ.
6) పరిమి కిరణ్ బాబు, పోరంకి, విజయవాడ.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఉద్యోగాలను పారదర్శకంగా అవినీతికి తావులేకుండా భర్తీ చేస్తునదని, ఈ విషయంలో నిరుద్యోగ యువత ప్రలోభాలకులోను అయ్యి మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు. ఈ ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

--x--